

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 252 | పేజీలు 12 | వేల 4/- | ఆదివారం 30 ఆగష్టు 2025


## కృష్ణమ్మ రాకతో...
# సీమ సస్యశ్యామలం





- పరమసముద్రం చెరువు వద్ద కృష్ణమ్మకు సీఎం జలహారతి
- కుప్పానికి కృష్ణమ్మ నీళ్లు.. ప్రజల హృదయాల్లో సీఎం!
- పోలవరం-బనకచర్లతో కరవు శాశ్వతంగా దూరం
- 8 సార్లు గెలిపించిన కుప్పం ప్రజలకు కృష్ణమ్మ కానుక
- కథ చెప్పేది వైసీపీ... కృషి చూపేది టీడీపీ!
- రాక్షసుల్లా అడ్డు పడినా... అభివృద్ధి ఆగదు!
- 738 కిలోమీటర్లు ప్రయాణించిన జలసాక్షి.. ఇది చంద్రబాబు శక్తి!
- కుప్పం బహిరంగ సభలో సీఎం చంద్రబాబు భావోద్వేగం
- సీమకి నీరు, యువతకి ఉద్యోగం.. ఇదే చంద్రబాబు మార్క్ పాలన!

*కృష్ణమ్మ నీళ్ల పయనం కుప్పం వరకు చేరి రాయలసీమకు కొత్త జీవనోపాధిని అందించింది. 738 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చిన ఈ నీరు ప్రజల నిరీక్షణలకు సమాధానం అవుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సీమ అభివృద్ధికి మేలుబడుగుగా నిలిచింది. ఇది కేవలం నీటి సరఫరా మాత్రమే కాదు, ఇక్కడి రైతులు, గ్రామీణులు ఎదుర్కొన్న సమస్యలపై గట్టి సంకల్పంతో ముందుకు సాగిన విజయ దీర్ఘ గాథ. ఇప్పుడు కుప్పం చుట్టూ పచ్చదనం పెరిగి, రైతులు ఆనందంగా సాగు చేసేందుకు తగిన నీరు అందడంతో రాయలసీమ అభివృద్ధికి అరికట్టలేని మార్గం సుగమమైంది.*

## స్త్రీ శక్తి బస్సులో సీఎం చంద్రబాబు

- 60 ప్రాంతాల్లో జలహారతులు
- మాట ఇచ్చా... నీళ్లు తెచ్చా"..
  అసెంబ్లీ హామీకి జీవం పోసిన చంద్రబాబు
- ప్రాజెక్టులపై ఫొటో ఎగ్జిబిషన్
- ప్రజలకు ప్రత్యక్షంగా అభివృద్ధి చూపించిన సీఎం
- హంద్రీ-నీవా పైలాన్ ఆవిష్కరణ
- వైసీపీ అడ్డుకైనా... నీటి ప్రవాహం ఆపలేరు
- చెరువుల్లో నీళ్లు... ప్రజల్లో ఆశల పంట!

## కుప్పం అభివృద్ధికి ఆరంభ ఘట్టం

- 6 ప్రైవేట్ సంస్థలతో ప్రభుత్వం ఎంఓయూలు
- రూ.2,050 కోట్ల పెట్టుబడులు.. 20,000కు పైగా ఉపాధి
- మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక శిక్షణ ప్రణాళిక
- ఫైబర్ బోర్డు, ఎయిర్‌క్రాఫ్ట్ యూనిట్లు, రాకెట్ తయారీ ప్లాంట్లు
- వ్యర్థాలను సంపదగా మలిచే గ్రీన్ టెక్నాలజీ ఒప్పందం
- వ్యవసాయ ప్రాసెసింగ్ హబ్‌తో 15,000 మందికి ఉపాధి
- చంద్రబాబు మాస్టర్‌ప్లాన్ కుప్పాన్ని
  మార్గదర్శక మోడల్‌గా తీర్చిదిద్దుతోంది



# వచ్చే ఐదేళ్లలో.. లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం

- **ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో పుష్కలంగా అవకాశాలు**
- **ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియా వైపు**
- **విశాఖలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్**
- **ఫుడ్ పార్కులు, కోల్డ్ స్టోరేజ్‌లతో మౌలిక వనరుల మెరుగుదల**
- **ఎంఎస్ఎంఈలకు ఉజ్వల అవకాశాలు**
- **వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్ దిశగా అడుగులు**
- **ఆహారపు అలవాట్లు మారుతున్న నేపథ్యంలో పెట్టుబడి చాన్సులు**
- **రతన్ టాటా హబ్, బిల్ గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం**
- **అమరావతిలో టీపీసీఐ చాప్టర్ ఏర్పాటు**
- **ఆక్వా, అగ్రి ప్రాసెసింగ్‌కి గ్లోబల్ లింకేజెస్**
- **విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు**
- **అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన**




విశాఖపట్నం, ఆగస్టు 29(ఎల్లో సింగం): ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను ఈ రంగాల్లో సాధిస్తామని సీఎం పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని.. భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తోందని అన్నారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ లో ఏపీ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని.. దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని సీఎం తెలిపారు. అలాగే 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్ గా ఉందని స్పష్టం చేశారు.

### ఫుడ్ ప్రాసెసింగ్ లో అవకాశాలు- ప్రోత్సాహకాలు

ఆంధ్రప్రదేశ్ లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఏపీ సొంతమని పెట్టుబడి దారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఫుడ్, బెవరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.

### ఆహారపు అలవాట్లు- మారుతున్న జీవన శైలితో పెట్టుబడులకు అవకాశాలు

ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయం అని సీఎం పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. వన్ ఫ్యామిలి - వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్, బెవరేజెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను కూడా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తామని అన్నారు. అలాగే అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్, ప్యాకేజింగ్ లాంటి సవాళ్ల పై దృష్టి పెడుతున్నామని సీఎం తెలిపారు.

మరోవైపు భారత్‌లో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ బ్రాండ్స్ గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

అందమైన విశాఖ ఇప్పుడు దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా ఖ్యాతి గడించిందన్నారు. త్వరలోనే సీ కేబుల్, డేటా సెంటర్లు కూడా విశాఖలో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు.

లిఏపీలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ పై చర్చలు

ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్ లో ఏపీలో విలువ జోడించిన ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. అలాగే ఆక్వా రంగంలో బ్రీడింగ్, నాణ్యమైన ఫీడ్, వ్యాధుల నియంత్రణ, ఎక్స్‌పోర్ట్ లింకేజిపై పారిశ్రామిక వేత్తలు, నిపుణులు, పరిశోధకులు చర్చించారు.

పంట ఉత్పత్తి అనంతర నష్టాల నివారణ, స్మార్ట్ కోల్డ్ చెయిన్, లాజిస్టిక్స్ సదుపాయాలపై దృష్టి పెట్టే అంశంపైనా చర్చలు చోటు చేసుకున్నాయి. డైరీ, పౌల్ట్రీ, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల ఆటోమేషన్, ఎగుమతి ప్రమాణాలపై సదస్సులో చర్చించారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు టీజీ భరత్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతి దారులు, నిపుణులు హాజరయ్యారు.

# విశాఖ బీచ్ రోడ్‌పై డబుల్ డెక్కర్ హంగామా




- **హాప్ ఆన్-హాప్ ఆఫ్ బస్సులకు సీఎం శ్రీకారం**
- **చంద్రబాబు చేతుల మీదుగా బీచ్ రోడ్ బస్సులకు జెండా ఊపు**
- **ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకూ 16 కిమీ పర్యాటక మార్గం**
- **ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులతో పర్యావరణహితం, ఆకర్షణ**
- **రూ.250కే 24 గంటల బస్సు టికెట్ - ప్రభుత్వం సబ్సిడీ**
- **బీచ్‌ల శుభ్రతకు ప్రజల భాగస్వామ్యం కోరిన సీఎం**
- **విశాఖను టెక్ & టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తామన్న చంద్రబాబు**
- **మహిళలకు సురక్షిత నగరంగా విశాఖకు ప్రాధాన్యత**

**విశాఖపట్నం, ఆగష్టు 29(ఎల్లో సింగం):** విశాఖ బీచ్ రోడ్‌ను పర్యాటకుల కోసం మరింత సౌకర్యవంతంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త ప్రయాణ సదుపాయాన్ని ప్రారంభించారు. హాప్ ఆన్-హాప్ ఆఫ్ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు ఆర్కే బీచ్ నుంచి తొట్ల కొండ వరకు 16 కిలోమీటర్ల మేర సుదీర్ఘ బీచ్ రోడ్ పై తిరుగుతాయి. పర్యాటకులు 24 గంటల పాటు చెల్లించాల్సిన టికెట్ ధరను రూ.500గా నిర్ణయించినప్పటికీ, సగం సబ్సిడీతో ప్రభుత్వం రూ.250కే ఈ సేవను అందించనుంది, దీని ద్వారా ఎక్కువ మంది ప్రయాణికులు ఆర్థిక భారాన్ని అనుభవించకుండా విశాఖ పర్యటనను ఆస్వాదించగలుగుతారు. పర్యావరణ హితమైన ఈ ఎలక్ట్రిక్ బస్సులు నగరంలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాల్లో సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తాయి. ముఖ్యమంత్రి స్వయంగా బస్సులో ప్రయాణించి పర్యాటకులకు అభివాదం తెలిపారు. ఈ ప్రయాణ సౌకర్యం ద్వారా విశాఖను దేశీయమే కాక అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులకోసం ప్రముఖ గమ్యస్థానంగా ఎదిగించడమే ప్రభుత్వం లక్ష్యంగా ఉంది.

# VEERAMACHINENI SURYA CHOWDARY


జి. లీలావతి
విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం


గొడబ ప్రభాకరరావు
పార్వతీపురం


జంగిలి భాస్కరరావు
చీరాల నియోజకవర్గం


తెంటు రమేష్ నాయుడు
విజయనగరం, పార్వతీపురం
ఉమ్మడి జిల్లాల ఇన్ ఛార్జ్


కేశవరపు చంద్ర కుమార్
రంపచోడవరం నియోజకవర్గం


ప్రసాద్
విజనగరం జిల్లా శృంగవరపుకోట


కస్తూరి విజయకుమార్
కృష్ణాజిల్లా


కొలగాని మహేష్
ఎన్ టీ ఆర్ జిల్లా


యం. మోహనరావు
సీతంపేట మండల రిపోర్టర్


నాగ
చంద్రగిరి స్టాఫ్ రిపోటర్

YELLOW SINGAM











వీరత్వం పేరుగా.. సంకల్పం స్ఫూర్తిగా..
సేవ హృదయముగా..అందరికీ అండగా నిలిచే..
మన అదినేత ఎల్లో సింగం ఛైర్మన్
**శ్రీ వీరమాచినేని సూర్య చౌదరి గారు**

YELLOW SINGAM HUNTING FOR TRUTH



**ఎల్లో సింగం బృందం తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు**

# స్త్రీ శక్తి బస్సులో సీఎం చంద్రబాబు

- 60 ప్రాంతాల్లో జలహారతులు
- మాట ఇచ్చా... నీళ్లు తెచ్చా.. అసెంబ్లీ హామీకి జీవం పోసిన చంద్రబాబు
- ప్రాజెక్టులపై ఫొటో ఎగ్జిబిషన్
- ప్రజలకు ప్రత్యక్షంగా అభివృద్ధి చూపించిన సీఎం
- హంద్రీ-నీవా పైలాన్ ఆవిష్కరణ
- వైసీపీ అడ్డుకైనా... నీటి ప్రవాహం ఆపలేరు
- చెరువుల్లో నీళ్లు... ప్రజల్లో ఆశల పంట!







**కుప్పం, ఆగస్టు 30(ఎల్లో సింగం):**

చంద్రబాబు జలహరతి ఇస్తున్న సమయంలోనే కుప్పంలోని మొత్తం 60కు పైగా ప్రాంతాల్లో జలహారతులు కుప్పం ప్రజలు ఇచ్చారు. కుప్పంలోని తన నివాసం నుంచి ఆర్టీసీ బస్సులో ముఖ్యమంత్రి ప్రయాణించారు.

మహిళలు, రైతులతో కలిసి స్త్రీ శక్తి బస్సులో సీఎం వెళ్లారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో సీఎం ప్రయాణించారు. స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగిన చంద్రబాబు.... తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళ్తున్నామని మహిళలు చెప్పారు. హంద్రీ-నీవా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు.

తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు చెప్పారు. ఇక సభకు హాజరయ్యే ముందు బోటులో పరమ సముద్రం చెరువులోకి వెళ్లి చెరువును పరిశీలించారు. ఇక సభలో 2014-19 మధ్య అసెంబ్లీలో సాగునీటి రంగంపై జరిగిన చర్చ వీడియోను సీఎం చంద్రబాబు ప్రదర్శించారు. నాడు ప్రతి నియోజకవర్గానికి నీళ్లిస్తామని సభలో చంద్రబాబు ప్రకటించిన వీడియోను పొందుపరిచారు. జగన్ అడ్డంగా పడుకున్నా... నీళ్లిచ్చి తీరతామంటూ నాడు సభలో నాడు చంద్రబాబు స్పష్టం చేస్తూ ప్రకటన వీడియో చూసిన సభికులు చప్పట్లతో సభా ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా వైసీపీ తీరును సభలో సీఎం ఎండగట్టారు. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించి.. కృష్ణా జలాలను సీమకు తీసుకువచ్చే ప్రయత్నం చేశామని నాడు సభలో జరిగిన చర్చను చంద్రబాబు వివరించారు. పట్టిసీమకు అడ్డుపడే ప్రయత్నం చేశారని వైసీపీ తీరును చంద్రబాబు దుయ్యబట్టారు. 2019 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల సీమకు నీరు చేరలేదని ముఖ్యమంత్రి వెల్లడించారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ను ముఖ్యమంత్రి సందర్శించారు. రిజర్వాయర్లల్లో నీరు ఏ విధంగా నింపుతున్నాం.. ప్రవాహాలు వస్తున్న తీరును జనానికి అర్థమయ్యేలా సీసీ కెమెరాల ద్వారా లైవులో చూపించే ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. నీటి విలువ, ఇరిగేషన్ కోసం ఎంత ఖర్చు పెడుతున్నామనే అంశాలను, ఎన్ని రోజుల్లో నీటిని తరలించామనే విషయాలను వివరిస్తూ లైవ్ డెమానిస్ట్రేషన్ ఇవ్వాలని సీఎం సూచించారు. హంద్రీ-నీవా కాల్వ విస్తరణ పనుల పైలాన్ ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.

# కుప్పం అభివృద్ధికి ఆరంభ ఘట్టం

- 6 ప్రైవేట్ సంస్థలతో ప్రభుత్వం ఎంఓయూలు
- రూ.2,050 కోట్ల పెట్టుబడులు.. 20,000కు పైగా ఉపాధి
- మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక శిక్షణ ప్రణాళిక
- ఫైబర్ బోర్డు, ఎయిర్‌క్రాఫ్ట్ యూనిట్లు, రాకెట్ తయారీ ప్లాంట్లు
- వ్యర్థాలను సంపదగా మలిచే గ్రీన్ టెక్నాలజీ ఒప్పందం
- వ్యవసాయ ప్రాసెసింగ్ హబ్‌తో 15,000 మందికి ఉపాధి
- చంద్రబాబు మాస్టర్‌ప్లాన్ కుప్పాన్ని మార్గదర్శక మోడల్‌గా తీర్చిదిద్దుతోంది







**కుప్పం, ఆగస్టు 30(ఎల్లో సింగం):**

కుప్పం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శరవేగ శంకుస్థాపన చేశారు. పారిశ్రామికత, వ్యవసాయం, మహిళా సాధికారత, స్పేస్ టెక్నాలజీ వంటి విభాగాల్లో అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరు ప్రముఖ సంస్థలతో ఎంఓయూలు చేసుకుంది. ఈ ఒప్పందాల ద్వారా సుమారు రూ.2,050 కోట్ల పెట్టుబడులు రాబడవుతుండగా, 20,000 మందికి పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభించనున్నాయి.

మహిళా పారిశ్రామికవేత్తలుగా 10వేల మందిని తీర్చిదిద్దేందుకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించేందుకు షీలీడ్స్ సంస్థతో ఒప్పందం జరిగింది. గ్రామీణ మార్కెట్లో ఈ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక వ్యూహం రచించబడింది. అలాగే, AGS-ITజ సంస్థతో కలిసి వ్యర్థాల నుండి సంపద సృష్టించే కార్యక్రమం ప్రారంభం కానుంది. ఇంటింటా వ్యర్థ నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు, పాఠశాలల స్థాయిలో 15 ఏళ్ల పాటు ప్రచారం జరగనుంది.

కింగ్స్ వుడ్ డెకార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.1,100 కోట్ల పెట్టుబడితో ఫైబర్ బోర్డు తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది, దీని ద్వారా 2,012 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. అదే విధంగా, పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్ సంస్థ రూ.150 కోట్ల పెట్టుబడితో 2 సీటర్ల ట్రైనింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ యూనిట్‌ను ప్రారంభించనుంది. ఇందులో ఏటా 70 నుంచి 100 విమానాలు తయారవుతుండగా, 250 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇంతటితో ఆగకుండా, బెంగుళూరుకు చెందిన ఎత్రెయల్ ఎక్స్‌ప్లోరేషన్ గిల్డ్ సంస్థతో కలిసి స్పేస్ టెక్నాలజీ రంగంలో మెజర్ లిఫ్ట్ లాంచ్ వాహనమైన “రేజర్ క్రెస్ట్ Mk-1” రాకెట్ తయారీ కోసం రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టేలా అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఫ్యాక్టరీ ద్వారా 500 మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. అంతేకాదు, రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ సంస్థతో వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం జరిగింది. రూ.300 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన ఈ సంస్థ 15 వేల మందికి ఉపాధి కల్పించే ప్రతిపాదనను సమర్పించింది. మామిడి, జామ, టమాటో వంటి పండ్ల పల్పింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు.

ఈ ఎంఓయూలు కుప్పానికి కొత్త వైపు తెరలేపుతున్నాయి. పరిశ్రమలు వస్తున్నాయి, ఉపాధి కలుగుతోంది, మహిళలకు శక్తి లభిస్తోంది. ఇదంతా చంద్రబాబు చేపట్టిన శాస్త్రీయ ప్రణాళికా అభివృద్ధి ఫలితమే. కుప్పం అభివృద్ధి గమ్యంగా మారింది.. ఇప్పుడు అది మార్గదర్శిగా కూడా నిలవబోతోంది.

# కుప్పంలో ఆవిష్కృతమైన చరిత్రాత్మక ఘట్టం

**కృష్ణా జలాలకు జల హారతినిచ్చి స్వాగతం పలికిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నిమ్మల రామానాయుడు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

కుప్పం (చిత్తూరు) ఆగస్టు 30(ఎల్లో సింగం)
చిత్తూరు జిల్లా కుప్పంలో చరిత్రాత్మకఘట్టం ఆవిష్కృతమైంది. కరువు భూతాన్ని తరిమేసేందుకు మొక్కవోని సంకల్పంతో శ్రీశైలం నుంచి తరలించిన కృష్ణా జలాలకు కుప్పంలోని హంద్రీ-నీవా ఉప కాలువ వద్ద శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నిమ్మల



రామానాయుడు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్వాగతం పలికి, జలహారతినిచ్చారు.
కృష్ణా జలాలకు హారతి ఇవ్వడానికి ముందు వారు కాలువ ఒడ్డున పైలాన్ ప్రారంభించారు. కృష్ణా జలాలు ప్రవహించే కాలువ ఒడ్డుకు కుప్పం ప్రజలు క్యూ కట్టారు.ఏపీ సీఎం చంద్రబాబు అపర భగీరథుడు అంటూ హర్షం వ్యక్తం చేశారు.

# విఘ్నాలు తొలగించే వేడుక వినాయక చవితి

**గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ త్వరగా కోలుకోవాలి**

**రంగన్నగూడెం వినాయచవితి వేడుకల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన "ఆళ్ళ" దంపతులు**



మంచిపనులకు విఘ్నాలు తొలగించి చెడుపనులకు విఘ్నాలు కలిగించి జగతి గతిని నడిపే స్వామి విఘ్నేశ్వరుడని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో తమ ఆవరణలో యువ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయకచవితి వేడుకల్లో రంగన్నగూడెం గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రంగన్నగూడెం మాజీ సర్పంచ్ ఆళ్ళ మణికృష్ణ దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొని విఘ్నేశ్వరుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గతేడాది వినాయకచవితి స్ఫూర్తితో ప్రగతి పనులు మొదలు పెట్టారని అవి సాగుతున్నా మరింత ఊపు అందుకోవాల్సిందని గణనాధుని దీవెనలతో ప్రగతి వెల్లివెరిసేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు కృషి చేయాలని సూచించారు. అలాగే వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు త్వరగా కోలుకోవాలని గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పుసులూరి పూర్ణ వెంకట ప్రసాద్, కసుకుర్తి వేణుబాబు,ఆలపాటి రాంబాబు యువ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తుమ్మల విజయ్, నెరుసు వెంకటేశ్వరరావు, తుమ్మల శ్రీనివాసరావు, మేకల ప్రసాద్, గొరిపర్తి తరుణ్, గోళ్ళ రాజా, వెనిగళ్ళ జ్ఞానశేఖర్, కొలుసు రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి కోటను సందర్శించిన కృష్ణ తేజ

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



రాష్ట్ర పంచాయతీ రాజ్ ఎం కృష్ణ తేజ బొబ్బిలి పర్యటనలో భాగంగా బొబ్బిలి కోటలో ఉన్న దర్బార్ మహల్ లో గల బొబ్బిలి యుద్ధం మ్యూజియంను సంద ర్శించారు.బొబ్బిలి యుద్ధం యొక్క విశే షాలను మరియు బొబ్బిలి రాజ వంశీ యుల యొక్క చరిత్రను బొబ్బిలి ఎమ్మె ల్యే బేబినాయన ఎం కృష్ణ తేజ కు వివ రించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అ ధికారులు మరియు స్థానిక ప్రజాప్రతిని ధులు పాల్గొన్నారు..

# "తెలుగు భాష- స్వర్ణ భారత్- తిక్కన" పురస్కారానికి 5 లక్షల రూపాయల మూలనిధి

## ప్రకటించిన భారత గౌరవ 13వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు

**- ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం**
**- అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని సూచన**

నెల్లూరు,ఎల్లో సింగం ప్రతినిధి:
భారత గౌరవ 13వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు తెలుగు భాషపై తన మమకారాన్ని మరోసారి చాటుకున్నారు. నెల్లూరులోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని శనివారం సందర్శించిన సందర్భంగా "తెలుగు భాష- స్వర్ణ భారత్- తిక్కన" పురస్కారానికి తన వ్యక్తిగత పెన్షన్ నుంచి 5 లక్షల రూపాయలు మూల నిధిగా ప్రకటించారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ప్రతి ఏటా ఎంపిక చేసే తెలుగు భాష సేవకులకు ఈ మూల నిధి నుంచి పురస్కారం అందజేస్తారు.నెల్లూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్ ఆవరణలో ఉన్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా శ్రీ వెంకయ్య నాయుడు మాట్లాడుతూ
ఈ అధ్యయన కేంద్రాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఉందని అన్నారు. " భారత ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికల్లో ప్రాచీన భారతీయ భాషల పరిరక్షణ, పోషణ, అభ్యున్నతి, ప్రాచుర్యం అత్యంత ప్రాధాన్యత గల అంశాలు. అందులో భాగంగానే వివిధ భాషల అధ్యయన కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఏ భాష అధ్యయన కేంద్రం అయినా ఆ భాష మాట్లాడే గడ్డపై ఉంటే న్యాయం జరుగుతుంది. అందుకే తిక్కన సోమయాజి నడవడిన నేల మీద ఈ విశిష్ట కేంద్రం ఏర్పాటు చేయడం సరైనది భావించి నా వంతు ప్రయత్నం చేశాను. తెలుగు భాషాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అద్దె లేకుండా తాత్కాలికంగానైనా సరే ఉచితంగా ఈ కార్యాలయాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చిన స్వర్ణభారత్ ట్రస్ట్ ట్రస్టీ శ్రీమతి దీపా వెంకట్ కు అభినందనలు." అని అన్నారు.
ఆంధ్రుడు ఆరంభ సూర్యుడు అనే అపవాదు తప్పని ఈ తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మనం నిరూపించాలని శ్రీ వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. "కేంద్ర ప్రభుత్వ దూరదృష్టితో, మన చొరవతో ఈ విశిష్ట కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషమే. అయితే ఇంతటితో మన బాధ్యత ముగిసిపోలేదు. ఎందుకంటే ఈ కేంద్రం మన రాష్ట్రంలో ఉంది, మన భాష ప్రాచుర్యం కోసం ఏర్పడింది. అందుకే దీన్ని ప్రోత్సహించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన కూడా ఆధారపడి ఉంది. కేవలం కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత అని సరిపెట్టుకోకూడదు. అందుకే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని నేను కోరుతున్నాను. తెలుగు గడ్డపై ఉన్న ఈ కేంద్రం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ముందుకు రావాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యామంత్రి చొరవ తీసుకోవాలి. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా నడుం బిగించాల్సిన అవసరం ఉంది." అని చెప్పారు.
తెలుగు భాషలో విస్తృతమైన పద సంపద ఉందని, దాన్ని కాపాడుకోవాలని శ్రీ వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. "తెలుగుభాషలో పద సంపదకు కొదవలేదు. ఎన్నో పదాలు కనుమరుగయ్యాయి. కనుమరుగవుతున్నాయి. వాటన్నింటినీ సేకరించి, అర్థాలను విడమరిచి ప్రజలందరికీ చేరువ చేస్తే ఆధునిక భావనలకు దగ్గరగా ఉండే ఎన్నో పదాలు మన భాషలోనే దొరుకుతాయి. ఆంగ్లభాషపై ఆధార పడాల్సిన అవసరం లేదు. నిఘంటు నిర్మాణ శాస్త్రం, చరిత్ర, సమాజ శాస్త్రం, మానవ నిర్మాణ శాస్త్రం, పురావస్తు సాక్ష్యాలు, లిఖితప్రతులు, ప్రాచీన లిపి శాస్త్రం, కళ, వాస్తుకళ, ప్రవాసాంధ్ర గాథలపై ప్రత్యేక దృష్టి సారించి ఆధునిక సాంకేతిక పదాలకు సమానమైన సహజ తెలుగు పదాలను గుర్తించి వాడుకలోకి తేవాలి. ప్రజలే, ముఖ్యంగా గ్రామీణ ప్రజలు చాలా పదాలను సహజ రీతిలో సృష్టిస్తారు. వాటిని ఒడిసి పట్టుకోవాలి. తెలుగులో ఒక్కో ప్రాంతంలో ఒక్కో మాండలికంలో ఒక్కో విశిష్టత ఉంది. ఆయా మాండలికాల్లో, ఆయా ప్రాంతాల్లో ఎంతో పద సపంద దాగి ఉంది. ఆ పద సంపదనంతటినీ ఒక్క చోట చేర్చి అందరికీ అందుబాటులోకి తెస్తే కొత్తగా పదాలను సృష్టించే అవసరమూ తగ్గుతుంది. ఈ పనిని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం చేపట్టాలి." అని చెప్పారు. మన భాషా సాహిత్య, సంస్కృతీ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఒక భాష ప్రాధాన్యత తగ్గితే దాని చుట్టూ ఉన్న వేలాది సంవత్సరాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు కూడా క్రమంగా తెరమరుగ వుతా యని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో, ఇతర రాష్ట్రాల్లో ఉన్న ప్రాచీన తెలుగు ప్రతులను, గ్రంథాలను యుద్ధప్రాతిపదికన డిజిటలీ కరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు శ్రీ మాడభూషి సంపత్ కుమార్ గారు, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీనివాసరావు గారు, దూరదర్శన్ పూర్వ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ రేవూరి అనంత పద్మనాభరావుగారు తదితరులు పాల్గొన్నారు. శ్రీ మాడభూషి సంపత్ కుమార్ గారు రచించిన కృష్ణదేవరాయల కీర్తి వ్యాస సంకలనం పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆయన శ్రీ వెంకయ్యనాయుడు అంకితమిచ్చారు.






## చెత్త నిర్వహణపై మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించండి

# కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి ఎల్లో సింగం ప్రతినిధి:
తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలు, నగరపాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు చెత్త తరలించే వాహనాల్లో మైకుల ద్వారా అవగాహన కల్పించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులకు సూచించారు. శనివారం నగరంలోని 30,31 వార్డుల్లో తొలగించాలని అన్నారు. నైట్ షెల్టర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బంది ని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డి.ఈ.లు మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.



# చంద్రగిరిలో “స్త్రీ శక్తి విజయోత్సవ సభ”

- మాయాలేదు. మంత్రం లేదు కనీ విని ఎరుగని రీతిలో వేలసంఖ్యలో హాజరైన మహిళా లోకం.
- చంద్రగిరి మార్కెట్ యార్డు సభా ప్రాంగణంలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ
- సభకు హాజరైన కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు.
- సభ స్థలానికి వచ్చిన మహిళలకు అభివాదం చేస్తూ, ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యే నాని.
- 44వేల ఓట్ల మెజారిటీ అందించిన మీ అందరికీ నా పాదాభివందనం ఎమ్మెల్యే పులివర్తి నాని
- నియోజకవర్గంలోని ఆదర అభిమానాలను నేను ఎన్నటికీ మర్చిపోలేను
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నా ప్రత్యేక ధన్యవాదాలు
- స్త్రీ శక్తి పథకం కూటమి ప్రభుత్వానికి భారం కాదు అది మా బాధ్యత:
- రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల ముందు మీకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాం.
- పథకాల అమలుతో పాటుగా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని కూడా కూటమి ప్రభుత్వం బాధ్యతగా చేస్తుంది.
- రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలు ఒక ఎత్తైతే చంద్రగిరి నియోజకవర్గం ఒక ఎత్తు.
- రాష్ట్రంలో రాక్షసుడు జగన్మోహన్ రెడ్డి అయితే చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి మరో రాక్షస పాలన కొనసాగించాడు.
- రాక్షస పాలకుడి నుండి చంద్రగిరి ని కాపాడిన వారిలో ముఖ్యులు సుధారెడ్డి “శివంగి” అనవచు ్చ సభా ప్రాంగణానికి వచ్చిన ముఖ్యులు
- కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉంటుందనీ చెప్పడానికి ఇదే నిదర్శనం పులివర్తి సుధా రెడ్డి .

చంద్రగిరి ఆగస్టు 30(ఎల్లో సింగం)
గత వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతిపాలై అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలన్నింటిని కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్నారు అందులో ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు చేయడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అందుకు నిదర్శనమే పులివర్తి నాని స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహణకు పిలుపునివ్వడంతో వందల సంఖ్యలో కాదు వేల సంఖ్యలో స్వచ్ఛందంగా హాజరవడంతో ఈ పథకం ఎంత విజయవంతమైందో చెప్పడానికి ఇది నిదర్శనం. కూటమి ప్రభుత్వానికి మహిళాలోకం ఈ విధంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు గత వైసిపి ప్రభుత్వ పాలనలో అధినాయకుడు వారి నాయకులు కుటుంబ పాలనలు కొనసాగించి రాష్ట్ర ఖజానాను దోచుకొని దాచుకున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికను మన ముందు తరాల వారిని గుర్తించి పాలన కొనసాగిస్తారు. చంద్రబాబు నాయుడు పాలనలో భవిష్యత్తు ప్రణాళికతో పాలన ఉంటుంది. స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు చేదోడు వాదోడు అవుతుంది. గత వైసిపి పాలకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాకు, నా కుటుంబానికి చాలా ద్రోహం చేశారు . మా కుటుంబాన్ని లేకుండా చేద్దామనుకున్నాడు. దేవుడు దయ మీ ఆశీస్సులతో ధైర్యంతోనే బ్రతికి బయటపడ్డాం అని పులివర్తి సుధా రెడ్డి గారు తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి మహిళకు నేను తోడుగా ఉంటా. నియోజకవర్గ ప్రజలందరూ వైసిపి నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మకండి. నియోజకవర్గాన్ని చిన్నాభిన్నం జరుగుతుందని పుకార్లను నమ్మకండి. మీరు నాతో తోడుగా ఉన్నంతవరకు నేను న్యాయ పోరాటానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని సుధారెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరిని అన్యాయాలకు, అక్రమాలకు అడ్డాగా తయారు చేశారు. గంజాయితో యువతను సర్వనాశనం చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే వాటన్నింటికీ చెక్ పెట్టారు. చంద్రగిరి అభివృద్ధి పై దృష్టి సారించారు. ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయల అభివృద్ధిని చంద్రగిరిలో చేసి చూపించాం. ఎన్నికలకు ముందు మీకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం. నేను ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ మీ ఇంట్లో ఓ కుటుంబ సభ్యుడిగానే మెలుగుతా అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సమస్యలు తీర్చడమే నా యొక్క ముఖ్య ఉద్దేశం. నియోజకవర్గంలో ఉద్యోగ మేళాలు నిర్వహించి వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాం. తిరుపతి జిల్లాలో అనేక రకాల పరిశ్రమలు వస్తున్నాయి . అందులో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. ఒకటిన్నర సంవత్సర కాలంలో అభివృద్ధి చేస్తున్న ఆదర అభిమానాలు అన్ని మా కుటుంబంపై ఉన్నాయి . అందుకు ఈ సభకు వచ్చిన మహిళా లోకమే నిదర్శనం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహాయం సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనవిజయం చేసిన ప్రతి ఒక్కరికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.





## పోలీసు నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జనంలో పాల్గొనండి


- ఎక్కడా అవాంఛనీయ ఘటనలు, అపశృతులు లేకుండా చూసుకోవాలి
- అనంతపురం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
- తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులకు ఎమ్మెల్యే ఆదేశం

అనంతపురంఎల్లో సింగం)
పోలీసు నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జనంలో పాల్గొనాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఆదివారం నగరంలో వినాయక నిమజ్జనం జరుగుతున్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులకు, ప్రజలకు పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు. నగరంలో జరిగే శోభాయాత్రను ప్రజలంతా వీక్షించే విధంగా పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారన్నారు.



మండపాల నిర్వాహకులు కచ్చితంగా పోలీసులు నిబంధనలు పాటించాలన్నారు. పోలీసులు, ఇతర అధికారులు నిర్ణయించిన విధంగా రాచానపల్లి, పంపనూరు సమీపంలో విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. నగరంలో జరిగే శోభాయాత్రను ప్రజలంతా వీక్షించే విధంగా పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారన్నారు. మండపాల నిర్వాహకులు కచ్చితంగా పోలీసులు నిబంధనలు పాటించాలన్నారు. పోలీసులు, ఇతర అధికారులు నిర్ణయించిన విధంగా రాచానపల్లి, పంపనూరు సమీపంలో విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. ఊరేగింపులో ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. డీజేలు ఇతర వాటి విషయంలో పోలీసులు సూచనలు పాటించాలన్నారు. నిమజ్జనం సమయంలో కాలువ వద్ద పిల్లలు, వృద్ధులు లేకుండా చేసుకోవాలన్నారు. అలాగే పోలీసులు సూచించిన సమయంలోనే నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు, అపశృతులకు పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని.. అలాగే ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర పంచాయతీ కమిషనర్ సుడిగాలి పర్యటన....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:
రాష్ట్ర పంచాయతీ శాఖ కమిషనర్ ఎం కృష్ణ తేజ బొబ్బిలి మండలంలో శనివా రం సుడిగాలి పర్యటన చేశారు.ముందు గా మెట్టవలస గ్రామ సచివాలయాన్ని పరిశీలించి పంచాయతీ కార్యదర్శి దగ్గర నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నా రు.సచివాలయం ఆవరణలో ఎమ్మెల్యే బేబినాయన తో పాటు రాష్ట్ర పంచాయ తీ కమిషనర్ కృష్ణ తేజ లు మొక్కలు నాటారు.అనంతరం జగన్నాధపురం గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. సచివాలయం పైన కొత్తగా నిర్మించిన డి ఎల్ డి ఓ కార్యాలయాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.జగన్నాధపురం గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. సచివాలయం పైన కొత్తగా నిర్మించిన డి ఎల్ డి ఓ కార్యాలయాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన మరియు ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొ న్నారు..

# నెల్లూరు పుర వీధుల్లో మహిళల స్త్రీ శక్తి భారీ ర్యాలీ

- థ్యాంక్యూ సీఎం సార్ అంటూ హోరెత్తిన నినాదాలు
- సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటూ ముందుకు నడచిన మహిళామణులు
- కూటమి ప్రభుత్వం పథకాల అమలుపై మహిళల హర్షధ్వానాలు






సంక్షేమ పథకాలను అమలు చేయడం అన్ని ప్రభుత్వాలు చేసే పనే. కానీ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చినా, ఖజానా ఖాళీ చేసి వెళ్లినా.. ఏమాత్రం తడబడకుండా పథకాల అమలు విషయంలో తన చిత్తశుద్ధి నిరూపించుకుంది కూటమి ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సూపర్ సిక్స్ హామీలను పట్టాలెక్కించింది. అధికారంలోకి వచ్చీ రాగానే పెన్షన్ల పెంపు ద్వారా తన చిత్తశుద్ధి నిరూపించుకుంది. పెన్షన్లు పెంచడమే కాదు, బకాయిలు కూడా చెల్లించి మంచి మనసు చాటుకున్నారు సీఎం చంద్రబాబు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. ఇలా అందరికీ పెన్షన్లు పెంచారు. ఏడాదికి రూ. 33వేల కోట్లు కేవలం పెన్షన్లకోసమే ఖర్చు చేయడం ఈ ప్రభుత్వం ఘనత అనే చెప్పుకోవాలి. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలుంటే అందరికీ పథకాన్ని వర్తింపజేయడం మరో సాహసం అనే చెప్పాలి. ప్రతి పిల్లవాడికి రూ.15వేలు చొప్పున తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది ప్రభుత్వం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.20వేలకు పెంచింది. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తోంది. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే తొలి సంతకాన్ని మెగా డీఎస్సీ ఫైలుపై చేసి ఏడాదిన్నరలోనే రిక్రూట్ మెంట్ కూడా పూర్తి చేసి 16వేలమందికి పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వబోతోంది కూటమి ప్రభుత్వం. ఇవన్నీ ప్రచారం కోసం చెబుతున్న మాటలు కాదు, ప్రచార ఆర్భాటాలు ఎంతమాత్రం కాదు. హామీలు అమలైన వేళ మహిళామణులు స్వచ్ఛందంగా తరలి వచ్చి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నెల్లూరు పురవీధుల్లో మహిళలు ప్రభుత్వనికి ధన్యవాద ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి మొదలైన ఈ ర్యాలీ పప్పుల వీధి వరకు సాగింది. దారి పొడవునా మహిళలు నినాదాలతో హోరెత్తించారు. సూపర్ సిక్స్ – సూపర్ హిట్ అంటూ ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలు చేశారు. నెల్లూరు నగరంలో జరిగిన ఈ ర్యాలీ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం అయింది. 5వేలమంది వస్తారని అంచనా వేస్తే.. దాదాపు 10వేలమందికి పైగా ర్యాలీలో పాల్గొన్నారని సంతోషం వ్యక్తం చేశారు మంత్రి నారాయణ గారు. మంత్రి నారాయణ గారి సతీమణి పొంగూరు రమాదేవి ఆధ్వర్యంలో మహిళా నేతలు కదం తొక్కారు.మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనూరాధ, నెల్లూరు సిటీ నియోజకవర్గ మహిళా క్లస్టర్లు కపిర రేవతి ,విజయమ్మ ,శ్రీలక్ష్మి ,అంచురు జానకి ,మంజుల ,శిల్పా ,చందన,గౌసున్నీసా ,డిప్యూటీ మేయర్ తాహసీన్ ఇంతియాజ్ , బీజేపీ, జనసేన నేతలు, మహిళా కార్పొరేటర్లు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నెల్లూరు పుర వీధుల్లో సూపర్ సిక్స్–సూపర్ హిట్ అంటూ నినాదాలు చేస్తూ మహిళలు ముందుకు కదిలారు. సూపర్ సిక్స్ పథకాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో మహిళా నేతలు ప్రసంగించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా సూపర్ సిక్స్ పథకాలను అమలులో పెట్టిన సీఎం చంద్రబాబు గారికి ధన్యవాదాలు తెలిపారు పొంగూరు రమాదేవి గారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని చెప్పారు. దానికి నిదర్శనం నెల్లూరు పురవీధుల్లో కనపడిన మహిళలేనని అన్నారు. మహిళలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి చెప్పామని, అప్పట్లో ప్రత్యర్థులు తమని హేళన చేశారని, నిధులు లేవన్నారని, కానీ ఇప్పుడు ఆ పథకాలను అమలు చేసి చూపించామని చెప్పారు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ. మాజీ సీఎం జగన్ పరదాల ముఖ్యమంత్రి అని, ఆయన ఎప్పుడూ జనంలోకి రాలేదని విమర్శించారు. నిధులున్నా లేకపోయినా తమ సీఎం చంద్రబాబు గారు పథకాలు అమలు చేసి చూపించారన్నారు. గత ప్రభుత్వహయాంలో నెల్లూరు నుంచి మంత్రి అయిన వారు ఖజానా ఖాళీ అని చెప్పారని, కానీ నేటి మంత్రి నారాయణ గారి హయాంలో నెల్లూరుకి నిధుల వెల్లువ వచ్చిందన్నారు. నారాయణ గారు మాటలు చెప్పే మంత్రి కాదని, పనిచేసే మంత్రి అని వివరించారు. ఈ కార్యక్రమానికి వచ్చి, మహిళలకు మద్దతిచ్చిన మంత్రి నారాయణ గారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరులో జరిగిన ఈ కార్యక్రమం ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శనం అని అన్నారు మంత్రి నారాయణ. 2014–2019 మధ్య కాలంలో నెల్లూరు నగర అభివృద్ధి కోసం తాను చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. 2014–19 నుంచి రూ.960 కోట్లు ఖర్చు పెట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరా పైప్ లైన్ల నిర్మాణం చేపట్టామని, దాదాపు 90శాతం పనులు పూర్తి చేశామని అన్నారు. మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయకుండా వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేసిందని, ప్రజల్ని మోసం చేసిందని అన్నారు. తిరిగి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన నిధుల్ని విడుదల చేయించామని చెప్పారు నారాయణ గారు. రూ.165 కోట్లు విడుదల చేయించి నెల్లూరుని సుందరంగా మార్చేస్తున్నట్టు తెలిపారు. డిసెంబర్ చివరిలోగా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ పూర్తవుతుందని, మరో ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కూడా పూర్తవుతుందన్నారు. దోమలు లేని నగరంగా నెల్లూరుని మార్చేస్తున్నట్టు చెప్పారు. నిధులు ఉండి పథకాలు అమలు చేయలేదని, కేవలం ఇచ్చిన మాట కోసమే సూపర్ సిక్స్ పథకాలను ఇంత త్వరగా అమలులోకి తెచ్చామని చెప్పారు మంత్రి నారాయణ గారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చిందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి ఉంచారన్నారు. అయినా కూడా తాము పథకాలు అమలు చేశామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నామని చెప్పారు. స్త్రీ శక్తి ర్యాలీలో పాల్గొన్న మహిళలకు మంత్రి నారాయణ గారు ధన్యవాదాలు తెలిపారు.

# అర్ధ నగ్న ప్రదర్శన ద్వారా నిరసన చేపట్టిన నిర్వాసితులు

**కంపెనీ కట్టనందున మా భూములు మాకే ఇవ్వాలని, జిందాల్ యాజమాన్యంపై చర్య తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ డిమాండ్**

శృంగవరపుకోట, బొడ్డవార ఎల్లో సింగం)

కంపెనీ పేరుతో భూములు తీసుకొని కంపెనీ కట్టకుండా సేకరించిన భూమిని తెగనమ్మడానికి సిద్ధపడ్డ జిందాల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని కంపెనీ నిర్మించలేని భూములను తిరిగి నిర్వాసితులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు పేదల వద్దనుండి సేకరించిన భూములను తిరిగి ఆ దళిత గిరిజన నిర్వాసితులకే ఇచ్చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్ చేశారు శనివారం బొడ్డవరలో బాధితులతో అర్ధ నగ్న ప్రదర్శన, నిరసన చేపట్టారు ఈ సందర్భంగా నిర్వాసితులతో చల్లా జగన్ మాట్లాడుతూ భూములు ఇచ్చిన నిర్వాసితులకు కంపెనీ కట్టి ఆ కంపెనీలో ఉన్నతమైనఉద్యోగం ఉంటుందని, ఆ కంపెనీలో భూమిపోయిన నిర్వాసులకు వాటా ఉంటుందని కొత్తగా గ్రామాలలో బడి గుడి నిర్మిస్తామని చెప్పి నమ్మించి భూమి తీసుకుని 18 ఏళ్లయిన ఎటువంటి నిర్మాణం చేపట్టకుండా బొడ్డవర– తాటిపూడి రోడ్డును ఆనుకొని ఉన్న విలువైన భూములను పారిశ్రామిక రియల్ ఎస్టేట్ పేరుతో వెంచర్లు వేసి కోట్లు వ్యాపారం చేయడానికి సిద్ధపడటం సిగ్గుచేటు అన్నారు జిందాల్ పరిశ్రమ పేరుతో దళిత,గిరిజనులను మాయ చేసి సేకరించిన భూములను ఇండస్ట్రియల్ రియల్ ఎస్టేట్ చేసుకునేందుకు జీవో నంబరు 14 తెచ్చి , ప్లాట్లుగా చేసి అమ్ముకునేందుకు సిద్ధపడటం చూస్తుంటే ఉద్దేశపూర్వకంగా జిందాల్ యాజమాన్యం నిరుపేదల నుంచి భూమి లాగేసుకుందని చల్లా జగన్ అన్నారు, కంపెనీ కట్టి ఆ కంపెనీలో మీకు మంచి భవిష్యత్ కల్పించి,భూమి విలువకు సరి సమానమైన షేర్లు ఇస్తామని నమ్మించడమే కాకుండా పది రూపాయలు విలువ గల షేరుకు మూడు సంవత్సరాల్లో వంద రూపాయలు అవుతుందని రాతపూర్వకంగా రాసి ఇచ్చినా,,,, ఇప్పుడేమో అవేవీ పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అన్నారు, భూమలిచ్చిన రైతులకు ఉద్యోగం లేక అటు ఉపాధి లేక ఒకతరమే నష్టపోవాల్సి వచ్చిందన్నారు న్యాయ సూత్రాలు ప్రకారం వారి భూమి వారికి వెంటనే అప్పగించాలని కోరారు ప్రభుత్వాలను పెద్దలను మచ్చిక చేసుకుని నిరాధారమైన పేదలను నట్టేట ముంచడం తగదన్నారు జందాలు భూములు చుట్టూ ఎన్నో అక్రమాలు జరిగాయి అన్నారు, దెప్పూరు




బంధవలస గ్రామాలు ఆ గ్రామస్తులకు కూడా తెలియకుండా రిజిస్ట్రేషన్లు జరిగిపోయాయి అంటే జెండాల యాజమాన్యం ఎంత కుట్రపూర్తంగా వ్యవహరించిందో అర్థం చేసుకోవాలన్నారు, పిల్లలకు ట్రైనింగ్ అని తీసుకెళ్లి తల్లిదండ్రుల ఆధార్ కార్డు వయసుతో మీకు ఉద్యోగ టైమ్ అయిపోయింది అని చెప్తున్నారంటేనే కంపెనీ యాజమాన్యం చేస్తున్న కుట్రలు అర్థం చేసుకోవాలన్నారు కంపెనీ కట్ట నందున నిర్వాసితుల భూమి వారికి వెంటనే అప్పగించాలని జగన్ డిమాండ్ చేశారు , పేదల భూమి పేదలకు ఇచ్చేవరకు దీర్ఘ కాలిక పోరాటానికి సిద్ధపడతామని జగన్ హెచ్చరించారు

# నీళ్లు ఇవ్వమంటే సినిమా సెట్టింగులు వేసి డ్రామాలు చేశాడు

## జగన్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు

- ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పానికి నీళ్లు ఇచ్చారు
- కనగానపల్లి మండలంలో హంద్రీ నీవా కాల్వ వద్ద జలహారతి
- చంద్రబాబు కృషి పట్ల రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్న సునీత



కుప్పం ప్రాంత ప్రజలు తమ ప్రాంతానికి నీళ్లు ఇవ్వమంటే.. గతంలో జగన్ రెడ్డి సినిమా సెట్టింగులు వేసి డ్రామాలకు తెర లేపారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పానికి హంద్రీనీవా నీళ్లు చేరుకున్న నేపథ్యంలో ఆయన ఇవాళ జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకు సంఘీభావంగా కనగానపల్లి మండలం, తగరకుంట సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్ద ఎమ్మెల్యే సునీత పుష్పాభిషేకం, జలహారతి కార్యక్రమం చేపట్టారు. స్థానిక రైతులు, మహిళలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు చేసి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎక్కడో ఉన్న శ్రీశైలం నుంచి కుప్పం వరకు హంద్రీనీవా కాలువ ద్వారా నీళ్లు తీసుకెళ్లారంటే దీని వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. గత కొన్నేళ్లుగా మా నియోజకవర్గానికి హంద్రీనీవా నీరు అందుతోందని.. ఇప్పుడు కూడా ప్రధాన చెరువులతో పాటు గొలుసు కట్టు చెరువులకు కూడా నీరు ఇస్తున్నారన్నారు. తమ ప్రాంత రైతులతో పాటు అన్ని ప్రాంతాల వారు ఇప్పుడు కూడా ప్రధాన చెరువులతో పాటు గొలుసు కట్టు చెరువులకు కూడా నీరు ఇస్తున్నారన్నారు. తమ ప్రాంత రైతులతో పాటు అన్ని ప్రాంతాల వారు సంతోషంగా ఉండాలన్నదే తమ అభిమతం అన్నారు. ఇప్పుడు కుప్పం ప్రాంత రైతుల ఆనందం చూస్తుంటే.. మా ప్రాంత రైతులు కూడా సంతోష పడుతున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు మా ప్రాంతాలకు నీరు ఇస్తూ.. ఆ తర్వాత తన నియోజకవర్గానికి నీరు తీసుకెళ్లారన్నారు. గతంలో జగన్ రెడ్డి ఆర్భాటంగా చంద్రబాబు కుప్పానికి నీరు తీసుకురాలేదని.. నేను తీసుకొచ్చానంటూ డ్రామాలు చేశారన్నారు. కానీ ఆ రోజు కాల్వల్లో మట్టితో సహా కొట్టుకుపోయిన సంగతి అందరికీ గుర్తుందన్నారు. చంద్రబాబు జగన్ రెడ్డిలా షోలు చేసే వ్యక్తి కాదని.. శాశ్వత పరిష్కారం దిశగా ఇప్పుడు పూర్తి స్థాయిలో నీరు ఇచ్చి చూపిస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు....

# సుస్థిర గిరిజనాభివృద్ధి కోసం ఐఐఆర్ఆర్ - సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం





విజయనగరం, ఎల్లో సింగం)
ఐసిఏఆర్%-%ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (%××==%), హైదరాబాద్ మరియు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (%జుఖూెూ%) మధ్య గిరిజనాభివృద్ధి కోసం అవగాహన ఒప్పందం (%వీశీఖ%) కుదిరింది.

సమావేశంలో పాల్గొన్నవారు

ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డా. ఆర్. ఎం. సుందరం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రముఖ శాస్త్రవేత్తలు డా. సి. ఎన్. నిరజ, డా. అమ్తుల్ వారిస్, డా. ఎ. పి. పద్మకుమారి, డా. బి. శ్రీదేవి, డా. పాపారావు వైకుంఠపు పాల్గొన్నారు. సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ తరఫున ఆఫీసియేటింగ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. అనిరుధ్ కుమార్ పాల్గొన్నారు.

చర్చించిన ముఖ్యాంశాలు

గిరిజన ప్రాంతాల్లో సేంద్రియ వరి సాగు ప్రోత్సాహం
ఇనుము, జింక్ అధికంగా ఉన్న వరి రకాల సాగు ద్వారా రక్తహీనత నివారణ
తక్కువ %+×% రైస్ రకాల ద్వారా డయాబెటిస్ నియంత్రణ
గిరిజన రైతులకు ఆధునిక వరి సాగు సాంకేతికతలపై శిక్షణ
బయోఫోర్టిఫైడ్ వరి విత్తనాల పంపిణీ, సాగులో ప్రోత్సాహం
మట్టి పరీక్ష, పురుగుమందు ఉచ్చులు, వ్యాధుల నియంత్రణపై శిక్షణ
%సూ×జ=×ూ% ప్రాజెక్టులో %జుఖూెూ%ను వాలంటరీ సెంటర్‌గా గుర్తింపు
ట్రైబల్ సబ్ ప్లాన్ (%ఖూెూ%) ద్వారా ఆర్థిక%-%సామాజిక అభివృద్ధి

అవగాహన ఒప్పందం వివరాలు

%వీశీఖ%పై %జుఖూెూ% తరపున ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్, ఐఐఆర్ఆర్ తరపున డా. ఆర్. ఎం. సుందరం సంతకాలు చే సి మార్చు కోవడం %ఝితీఅస్త్రఅఅఎఅ.
%భాగస్వామ్యం ద్వారా గిరిజన సమాజానికి స్థిరమైన వ్యవసాయాభివృద్ధి, పోషక భద్రత, ఆర్థిక%-%సామాజిక పురోగతి సాధించడమే లక్ష్యమని ఇరువురు సంస్థలు ప్రకటించాయి.

# రైతులకు మొక్కలు పంపిణీ



సీతంపేట ఆగస్ట్ 30(ఎల్లో సింగం)
సీతంపేటమండలంలోని మర్రిపాడుపంచాయతీపరిధిలో గల గుడగుడ్డి,రేగులగూడ, ఎగువ ద్వారబంధాలుగ్రామాలరైతులకు44 మందికి 710 జామిమొక్కలను స్థానిక ఐటిడిఎహార్టికల్చర్ సహకారంతోవెలుగు అసోసియేషన్ఆధ్వర్యంలో ప్రాజెక్టుమొక్కలను పంపిణీ చేస్తున్న అధికారులుకోఆర్డినేటర్ బి.క్రాంతి కుమార్ చేతుల మీదుగా మొక్కలు పంపిణీ చేశారు. ఈపండ్ల మొక్కలు తోటల పెంపకం ద్వారా రైతుకు మేలైన ఆరోగ్యం, మంచిఆదాయం, సుస్థిరమైన జీవనోపాధి పొందుతారని చెప్పారు. కార్యక్రమంలోఏరియా కోఆర్డినేటర్లు, సవర ఆనందరావు పి నాగేశ్వరరావు, గోపాల్ రావు,ఎస్ రామయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 2,3 తేదీల్లో ఆది కర్మయోగి శిక్షణ


సీతంపేట ఆగస్ట్ 30(ఎల్లో సింగం)
సెప్టెంబర్ 2,3 తేదీల్లో వైటిసిలో ఆది కర్మయోగి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె.సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. 24సచివాలయాల్లో 32 పంచాయతీల సచివాలయ సిబ్బందికి డిఎజోగా ఏపంచాయతీలకు నిర్వహించారో కార్యదర్శులు సచివాలయం సిబ్బంది,మండల లెవెల్ అధికారులు సచివాలయ సిబ్బంది ముగ్గురుమండలలెవెల్అధికారులు 14 మంది తప్పనిసరిగా శిక్షణకు హాజరుకావాలని తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలు అందిస్తా

## గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు ఎల్లో సింగం)
గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా కమిటీ సభ్యులు హాజరయ్యారు హాస్పిటల్లోని పలు సమస్యలపై చర్చించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగిందని కలెక్టర్ నిధులతో హాస్పిటల్ ప్రహరీ గోడ నిర్మించడం జరిగిందని అలాగే అదనపు టాయిలెట్ బ్లాక్ కు ప్రతిపాదనలు పంపిస్తున్నామని తెలిపారు డయాలసిస్ యూనిట్ లో పలు సమస్యలు తెలియజేశారని ప్రతిపాదనలు పంపిస్తున్నామని తెలిపారు డయాలసిస్ యూనిట్ లో పలు సమస్యలు తెలియజేశారని వీటిపై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని వెల్లడించారు వైద్యులు హాస్పిటల్ టైమింగ్ లో డయాలసిస్ యూనిట్ లో పలు సమస్యలు తెలియజేశారని ప్రతిపాదనలు పంపిస్తున్నామని తెలిపారు డయాలసిస్ యూనిట్ లో పలు సమస్యలు తెలియజేశారని వీటిపై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని వెల్లడించారు వైద్యులు హాస్పిటల్ టైమింగ్ లో అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు అందించాలని కోరారు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ కొన్ని సమస్యలు తెలియజేశారని వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు హాస్పిటల్ కి వచ్చే రోగులపట్ల వైద్యులు సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి వైద్య సేవలు అందించాలని సూచించారు ఈ సమావేశంలో హాస్పిటల్స్ సూపర్డెంట్ షరీనా,కిరణ్ కుమార్,బిల్లు చెంచురామయ్య, భారతి,డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

# 47వ డివిజన్ నగరత్సవంలో పాల్గొన్న విబిఆర్



నెల్లూరు నగరం ఎల్లో సింగం)
వినాయక చవితి పర్వదిన ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి 47వ డివిజన్ పరిధిలో కాపు వీధిలో జరిగిన విగ్నేశ్వరుని నగరోత్సవం లో నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సకల శుభాలు కలుగజేసే విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మహేష్ తెలుగుదేశం ముఖ్య నాయకులు ఆనం రంగమయూర్ రెడ్డి,పుట్ట అజయ్, హరి, రాజేష్, యూత్ లీడర్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బొబ్బిలి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
వార్షిక తనిఖీల్లో భాగంగా బొబ్బిలి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా బొబ్బిలి పోలీస్ స్టేషన్ లో ఉన్నటువంటి క్రైమ్ ప్రాపర్టీస్ ను పరి శీలించారు.సరైన ఆధారాలతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారికి,వారి ప్రాపర్టీస్ ను తిరిగి అందించవలసిందిగా స్థానిక సిబ్బందికి సూచించారు.తర్వాత బొబ్బి లి పోలీస్ స్టేషన్ మొత్తం పరిశీలించి,ఏ ఏ గదులను ఏ ఏ విభాగాలకు వాడుతు న్నారు అనే విషయాలను పట్టణ సీఐ కటకం సీఐ కటకం సతీష్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.తర్వాత ఆఫీస్ రికార్డులను అన్నింటినీ జిల్లా ఎస్పీ వకు ల్ జిందల్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.వార్షిక తనిఖీ ల్లో భాగంగా,బొబ్బిలి రావటం జరిగింద ని తెలియజేశారు.బొబ్బిలి పోలీస్ స్టేష న్ పరిధిలో ఎటువంటి క్రైమ్స్ జరుగు తున్నాయి.క్రైమ్ ఎంక్వైరీస్ ఎలా జరు గుతున్నాయి,లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్స్ ఏమైనా ఉన్నాయా,ఎన్ఫోర్స్మెంట్ యాక్టి విటీస్ ఎలా జరుగుతున్నాయి అనే విషయాలపై రివ్యూ చేయడం జరిగింద ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలియ జేశారు.బొబ్బిలి పోలీస్ స్టేషన్ లో ఎన్ని కేసులు నమోదయ్యాయి,వాటి యొక్క దర్యాప్తు ఎంతవరకు వచ్చింది అనే విష యాలపై రివ్యూ చేయడం జరిగిందని తెలియజేశారు.ప్రస్తుతం జరుగుతున్న గణపతి ఉత్సవాలపై రివ్యూ చేయడం జరిగిందని తెలియజేశారు.గణపతి






ఉత్సవాలు జరుపుకునే వారు స్టేట్ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా పర్మిషన్లు తీసుకోవా లని సూచించారు.పరిమిషన్లు ఉచితం గానే ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. పరిమిషన్ లేకుండా ఎవరు ఉత్సవాలు జరుపుకోకూడదని అన్నారు.వాటి వివ రాలు కూడా తీసుకోవడం జరిగిందని తెలిపారు.బొబ్బిలి ప్రాంతంలో ప్రమాదా లు జరుగు స్థలాలు, అదేవిధంగా ప్రమా దాల జరగకుండా తీసుకుంటున్నటు వంటి జాగ్రత్తల గురించి రివ్యూ చేయ డం జరిగిందని తెలిపారు.అన్ని రికార్డు లను పరిశీలించడం జరిగిందని ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.జిల్లాలో క్రైమ్ శాతం తగ్గిందని తెలియజేశారు.గంజా యి నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.గంజాయిని పండించే వారి పైన,అలాగే సరఫరా చేసే వారిపైన కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.కేసులు కూడా గత సంవత్స రం కంటే మూడు రెట్లు పెరిగాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. అరెస్టులు కూడా గతం కంటే నాలుగు రెట్లు పెరగడం జరిగిందని అన్నారు.గం జాయి సరఫరా చేసే వారిపై సీట్లు ఓపెన్ చేస్తూ,వారిపై పిట్ అండ్ ప్రివెంట్ కేసు లు నమోదు చేయడం జరిగిందని తెలి పారు.గంజాయి ద్వారా అక్రమ సంపాద న చేసే వారిపై కేసులు నమోదు చేసి, వారి ఆస్తులను కూడా సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో నలు గురు వ్యక్తులకు సంబంధించి,ఐదు కోట్ల వరకు ఆస్తులను సీజ్ చేయడం జరిగిం దని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపా రు.అదే విధంగా సైబర్ క్రైమ్ పై కూడా ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలియజే శారు.రకరకాల మోసాలతో వారు ప్రజ లను మోసం చేస్తున్నట్లు తెలిపారు. కాబట్టి,ఈ విషయంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే నిమిత్తం,పోలీస్ శాఖ కాబట్టి,ఈ విషయంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే నిమిత్తం,పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. హనీ ట్రాప్ మరియు లోన్ యాప్స్ పై రెండు వీడియోలు తయారు చేసి ప్రజలకు అందించడం జరిగిందని తెలిపారు.మీడియా మరియు ప్రెస్ ద్వారా కూడా ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు.ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న,సైబర్ క్రైమ్ మాత్రం ఆగడం లేదని,కాబట్టి ప్రజలకు అవగాహన కల్పించి దానిని అరికట్టడానికి డిపార్ట్మెంట్ చాలా యాక్టివ్ గా పని చేస్తుందని అన్నారు.మీ అకౌంట్ బ్లాక్ అయింది ఓపెన్ చేయాలంటే పాస్వర్డ్ చెప్పండి అని లేదా మీ పిల్లలు పోలీస్ కేసులలో ఇరుక్కున్నారు వారిని విడి పించాలంటే డబ్బులు కావాలి అని, మీ రు లోన్ తీసుకొని కట్టలేదు,కట్టకపోతే మీ వివరాలు బయట పెడతామని, రకరకాలుగా భయపెడుతూ,ప్రజల దగ్గర నుంచి డబ్బులు రావడానికి సైబర్ నేరస్తులు ప్రయత్నిస్తుంటారని, అటు వంటి ట్రాప్ లో పడవద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. కొంత మంది ఆర్థిక ఇబ్బందులు ద్వారా లోన్ యాప్ లకు ఆకర్షితులై సైబర్ నేరస్తుల బారిన పడుతున్నారని అన్నారు. అంతే కాకుండా మీరు ఇన్వెస్ట్మెంట్ పెడితే మీ డబ్బులు రెట్టింపు అవుతాయని ఆశ చూపుతూ,తీరా డబ్బులు పెట్టిన తర్వా త వారిని మోసం చేస్తూ ఉంటారని అ న్నారు.సైబర్ నేరాలు పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు.ఈ కార్యక్ర మంలో బొబ్బిలి డిఎస్పీ జి భవ్యరెడ్డి, టౌన్ సీఐ కటకం సతీష్ కుమార్,రూరల్ సీఐ కె నారాయణ రావు,టౌన్ ఎస్ఐ రమేష్,ఏ ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ - స్త్రీ శక్తి పథకం విజయోత్సవ ర్యాలీ







**చీరాల**
చీరాల పట్టణం మున్సిపల్ కార్యాలయం నుండి గడియార స్తంభం వరకు నిర్వహించిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ - స్త్రీ శక్తి పథకం విజయోత్సవ ర్యాలీలో మహిళలతో కలిసి పాల్గొన్న చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శ్రీ మద్దులూరి మహేంద్రనాథ్ గారు.గడియార స్తంభం దగ్గర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారు చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మహిళలు కోలాటం ఆడుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం 14 నెలల పాలనలో సూపర్ సిక్స్ పథకాలన్నీ వరుసగా అమలు చేస్తూ తన చిత్తశుద్ధిని చాటుకుంటోంది. ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతమైన సందర్భంగా... రాష్ట్రవ్యాప్తంగా మొదటి వారంలోనే ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించిన కోటి 4 లక్షలకు పైగా మహిళలకు ఏకంగా రూ.41.22 కోట్లు ఆదా అయింది. నిరుపేద మహిళకు ఆర్థిక స్వావలంబన, సంపూర్ణ మహిళాసాధికారిత సాధన దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ మహిళలు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా జరగనున్న శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం





విజయనగరం నియోజకవర్గం ఎల్లో సింగం న్యూస్
అక్టోబర్‌లో వైభవంగా జరగనున్న శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం పండుగ నిర్వహణపై, ఈ రోజు కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాసరావు తో కలిసి పాల్గొన్న విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు . ఈ పండుగను నిర్వహించేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు మరియు సౌకర్యాలపై సంబంధిత విభాగాల అధికారులతో తో చర్చించడం జరిగింది.

## కొండబోలు వినాయక రావు కి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ..



**నందిగామ**
మండలం లో చందాపురం గ్రామంలో కూటమి నేతలతో కలిసి పర్యటించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ మేరకు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురై కుడి కాలు శాస్త్ర చికిత్స అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకోనుచున్న కొండబోలు వినాయకరావు ని వారి స్వగృహంలో కలసి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగినది.

## సబ్ జైలును సందర్శించిన జడ్జి హరిప్రియ

**సీతంపేట ఆగస్ట్ 30(ఎల్లో సింగం)**



పాలకొండ మున్సిప్ మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్సివిల్ జడ్జి సి హెచ్ హరిప్రియ పాలకొండ సబ్ జైలును శనివారం సందర్శించి ఖైదీలతో మాట్లాడారు ఈసందర్భంగా ఆమె ఒక్కొక్క ఖైదీ తో మాట్లాడుతు ఈజైల్లో మీకు ఏమైనా ఇబ్బందిగా ఉందా అలాగేమెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా బెయిల్ కోసంలాయర్లను ఏర్పాటు చేసుకున్నారా అని అడుగుగాఖైదీల ఇక్కడ అంతా బాగనే ఉంది ఆహారం తోపాటు ఆరోగ్యం పైన కూడాజైలు అధికారులుశ్రద్ధతీసుకుంటున్నారని జడ్జిమేడమ్ కీ చెప్పారు మేడమ్ వాళ్ళ తో మాట్లాడుతు మీకుజైల్లో ఏ సమస్యలు ఉన్నకంప్లీట్ రాసి కంప్లీట్ బాక్స్ లోవేయాలి ని చెప్పారు ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు శామ్యూల్ బొడ్డు రామ్మోహన్ రావుఎ శివదాసు ఎం వేంకటేశ్వర్లు జైలు ఇన్చార్జ్ రమణయ్య హెడ్ వార్డర్ బి విజయకుమార్ హేమసుందర్ బి నరశింహులు జి పి టి నాయుడుఎం శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# విద్యాశాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోళ్ల,




శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 30:- శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు కోళ్ల లలిత కుమారి శుక్రవారం విశాఖపట్నం పర్యటనలో ఉన్న రాష్ట్ర మానవ వనరులు మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను విశాఖ టిడిపి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారని అనంతరం శృంగవరపుకోట నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిణామాలు అలాగే నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి విద్యాశాఖ మంత్రికి వివరించడం జరిగిందని,అదేవిధంగా పార్టీకి అంకితభావంతో దశాబ్దాలుగా పనిచేసిన పొట్లూరు రత్నాజీకి దాసరి కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారని అన్నారు నియోజకవర్గ పరిధిలో టిడిపి పార్టీకి పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తారనడంలో ఎస్.కోట నియోజకవర్గం అన్ని సందర్భాలలో ముందు ఉంటుందని తెలిపారు రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు పొట్నూరు రత్నాజీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

# నందిగామలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

## గాంధీ సెంటర్‌లో భారీ గణనాథుని మండపం దర్శనం



నందిగామ ఎల్లో సింగం పట్టణంలోని గాంధీ సెంటర్‌లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని మండపం వినాయక చవితి సందర్భంగా భక్తులను ఆకర్షిస్తోంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ గణేష్ మండపం సంప్రదాయ శోభతో, ఆకర్షణీయమైన అలంకరణలతో భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందిస్తోంది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ (తెదేపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు , ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య) గారు ఈ భారీ గణనాథుని మండపాన్ని దర్శించి, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవినేని ఉమామహేశ్వరరావు గణపతి దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక భావనలను, సామాజిక సామరస్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు చేసిన ఏర్పాట్లను అభినందిస్తూ, ప్రజలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడు అన్ని విఘ్నాలను తొలగించి, భక్తులకు సుఖసంతోషాలను ప్రసాదిస్తాడని, ఈ ఉత్సవాలు ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, ఐశ్వర్యాన్ని తెస్తాయని ఆకాంక్షించారు. జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య) కూడా గణనాథుని దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, నందిగామ పట్టణంలో ఈ వినాయక చవితి ఉత్సవాలు భక్తులకు ఆనందాన్ని, ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని అందిస్తున్నాయని, నిర్వాహకుల కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి స్థానిక భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, గణపతి దేవుని ఆశీస్సులు పొందారు. గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ భారీ మండపం, వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# వైభవోపేతంగా సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణం

## వాసవి మార్కెట్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనమైన నిర్వహణ




నందిగామ ఎల్లో సింగం
నందిగామ పట్టణంలో గణపతి ఉత్సవ కమిటీ వాసవి మార్కెట్ ఆధ్వర్యంలో సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం శోభాయమానంగా జరిగింది. పట్టణ రథం సెంటర్ నందు వేద మంత్రాల నడుమ భక్తుల సందోహం మధ్య కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.

**వేదమంత్రాల నడుమ వైదిక కార్యక్రమాలు**

ఈ మహోత్సవాన్ని ప్రధాన అర్చకులు శ్రీమాన్ కే. సీతారామాచార్యులు, ఉప ప్రధాన అర్చకులు శ్రీమాన్ నృసింహాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. సహస్రనామార్చన, నీరాజనం, మంత్రపుష్పములు, లక్ష్మీనారాయణ సుదర్శన హోమం వంటి వైదిక కర్మలు ఘనంగా జరిగాయి. కదలి ఫలములు, పుష్పాలతో స్వామివారి అలంకారం భక్తులను ఆకట్టుకుంది.

**ప్రముఖ నేతల హాజరు**

కళ్యాణ మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), శ్రీరామ్ చిన్నబాబు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి, కూటమి నేతలు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు కూడా భక్తి శ్రద్ధలతో స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు.

**వేద పండితుల సత్కారం – తీర్థప్రసాదాల పంపిణీ**

కళ్యాణ మహోత్సవం అనంతరం వేద పండితులు ప్రముఖులను దృశ్యాలువాతో సత్కరించారు. వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణం దర్శించుకున్నారు.

**భక్తులకు ఆధ్యాత్మికానందం**

గణపతి ఉత్సవాల మధ్య భాగంగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవం నందిగామ పట్టణాన్ని ఆధ్యాత్మిక ఉత్సాహంతో నింపింది. వేలాది మంది భక్తులు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి ఆధ్యాత్మికానందం పొందారు.

# గుర్రపు డెక్కను తొలగిద్దాం రండి...!

## రైతులు, సామాజిక కార్యకర్తలు తరలిరావాలి

### పిలుపునిచ్చిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- పార్వతీపురం మన్యం జిల్లా, సీతానగ రం మండలం చిన్నయ్యవలస గ్రామం దగ్గర తోటపల్లి ప్రధాన కాలువలోని నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్న గుర్రపు డెక్క ను తొలగించేందుకు ముందుకు రావాల ని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమి తి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు పిలుపు నిచ్చారు. శనివారం ఆయన విలేఖరుల తో మాట్లాడుతూ ఇటీవల జంఝావతి కాలువను పరిశీలించిన సందర్భంలో సీతానగరం మండలం చిన్నయ్యవలస గ్రామానికి చెందిన రైతులు తోటపల్లి ప్రధాన కాలువలోని నీటి ప్రవాహాన్ని గుర్రపు డెక్క అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఈ విషయాన్ని సంబంధిత పాలకులు అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. దీంతో గుర్రపు డెక్కు తొలగించే కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రైతులు, సామాజిక కార్యకర్తలు, ఇతర సంఘాల భాగస్వామ్యంతో 2025 సెప్టెంబర్ 1 సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రమదాన కార్యక్రమం ద్వారా స్వచ్ఛందంగా చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కాబట్టి ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని నీటి వనరుల పరిరక్షణతో పాటు, రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని కలిగించటానికి దోహదపడాలని కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. వివరాలకు 8555913959 ను సంప్రదించాలన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలను అందించాలన్నారు.

# గణనాధుని సేవలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి

## సోంపల్లి తులసి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం




తిరుపతి ఆగస్టు 30(ఎల్లో సింగం) తిరుపతి జీవకోనలో గణనాధుని సేవలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి 48 వ వార్డులో ముందుగా గణనాధుని దర్శించుకుని అనంతరం ప్రజలందరికీ అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 48 వ వార్డు అధ్యక్షులు తిరుమల నాయుడు, సోంపల్లి తులసి, సోంపల్లి రాఘవ,శ్యామల బిసి రాష్ట్ర నాయకులు జగన్నాథం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలి రోడ్ల దుస్థితికి ప్రధాన కారణం గత వైసీపీ ప్రభుత్వమే ఎమ్మెల్యే బేబినాయన

## పారాది వంతెన నిర్మాణం జాప్యం కారణంగా రోడ్ల అభివృద్ధి ఆలస్యం జరిగింది, ప్రజలు అర్థంచేసుకుని సహకరిస్తున్నారు



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
బొబ్బిలి రోడ్లు దుస్థితికి గత వైసీపీ ప్రభుత్వమే ప్రధాన కారణం అని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.శనివారం ఉదయం బొబ్బిలి కోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పలు అంశాలపై మాట్లాడారు. ఎన్నడూ లేని విధంగా బొబ్బిలి నియోజకవర్గం చరిత్రలో మాజీ ఎమ్మెల్యే శంబంగి కి ఓటమి కలిగిన కారణంగా మానసిక ఒత్తిడికి గురై, వారు గత 5 ఏళ్లు ఎమ్మెల్యే గా ఉన్నా, పారాది బ్రిడ్జి సమస్యని పక్కన పెట్టి వారి స్వార్థంతో తాత్కాలిక వంతెనలు వేసి సొమ్ముచేసుకున్న సంగతి మర్చిపోయారని ఎమ్మెల్యే బేబినాయన గుర్తుచేశారు.కేవలం పారాది బ్రిడ్జి కార ణంగా ట్రాఫిక్ ను బొబ్బిలి పట్టణం, తెర్లాం మరియు బాడంగి రోడ్లు ద్వారా మళ్లించడం వలన మాత్రమే రోడ్లు పాడయ్యాయని తెలిపారు.ఇంత ఆర్థిక సంక్షోభంలో కూడా బొబ్బిలి నియోజక వర్గ రోడ్ల పరిస్థితి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, కావలసిన నిధులు మంజూరు చేయించానని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. సుమారు 9 కోట్లు రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు విలేకరుల సమక్షంలో ఎన్నో సార్లు చెప్పానని, వారిలాగా స్వార్థ రాజకీయాలు చేసే మనిషి బేబినాయన కాదు అని అన్నారు.ఒక ప్రణాళిక ద్వారా నియోజకవర్గ అభివృద్ధి చేస్తామని , ప్రతిపక్షాల మాటలకు కుంగిపోమని అన్నారు.. మీరు పదే పదే చెప్పిన ఆ రాజా కాలేజ్ రోడ్డు లోనే చాలా విద్యాసంస్థలు ఉన్నా యని చెప్పారు, తన సొంత నిధులతో శాశ్వత మరమ్మత్తులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. తన వద్ద ప్రతి బిల్లు ఉందని), పురపాలక నిధులు విడుదల అవ్వగానే వాటిపై కాంక్రీట్ తో రోడ్లును నిర్మిస్తామని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. మీ హయాములో పండగల పేరుతో, మీరు చేసినట్లుగా ఉత్తి మట్టి వేసి లక్షల నిధులు వృధాచెయ్యలేదని ఎద్దేవా చేశారు.మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు చెప్పినట్లు 12 మంది యువకులు మరణించడానికి పలు కారణాలు ఉన్నాయి తప్ప, కేవ లం రోడ్లు బాగోలేక కాదు అని చెపుతు న్నారని అన్నారు.కావాలంటే ఆ కుటుం బాలను పరామర్శించి వివరాలు తెలు సుకోవాలని అన్నారు.దయచేసి యువ కుల మరణాలపై మీ అధినాయకుడు లా శవరాజకీయాలు చేయొద్దని ఎమ్మె ల్యే బేబినాయన హితవు పలికారు.

గ్రోత్ సెంటర్ లో ఏమైనా అభివృద్ధి జరిగింది అంటే, అది కేవలం టీడీపీ హయాములోనే జరిగిందని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. పారిశ్రామికవే త్తలతో కుమ్మక్కయ్యి, కార్మికులను పో లీసులతో కొట్టించిన ఘనత మీకే దక్కు తుందని అన్నారు.మీ స్వలాభాలకోసం మన ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారంటూ ఎమ్మెల్యే బేబినాయన ధ్వజమెత్తారు. అంతేకాకుండా మీ పార్టీ పెద్దలకోసం కారుచౌకగా భూములను మంజూరు చేసి, పలు శాఖలను మేనేజ్ చేసి బొబ్బిలి నియోజకవర్గంలో ఉన్న కొన్ని గ్రామాలు మరియు పట్టణానికి గల త్రాగునీటి సదుపాయాలను దారి మళ్లించిన సంగతి మరిచారా అంటూ ప్రశ్నించారు.? మీ ప్రభుత్వ హాయంలో పరిశ్రమలు బయటికి పారిపోయిన చరిత్ర ప్రజలు మర్చిపోలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్ని పరిశ్రమలు ముందుకు వస్తున్నాయో ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ ను తప్పుదారి పట్టించినట్లు ఇంకెక్కడా లేదని, బోరులు లేకుండా, ట్యాంకులు లేకుండా ఇంటింటికీ కొళా యిలు వేసేసి మమ అనిపించిన ఘనత మీకే దక్కుతుందని ఎమ్మెల్యే బేబినా యన ఎద్దేవా చేశారు. ఆ నిధులను ఎలా పక్కత్రోవ పట్టించారో తమకి తెలుసునని అన్నారు.పవన్ కళ్యాణ్ సహకారం, సంకల్పంతో ప్రతి గ్రామానికి తమకి తెలుసునని అన్నారు.పవన్ కళ్యాణ్ సహకారం, సంకల్పంతో ప్రతి గ్రామానికి త్రాగునీరు, రోడ్లను నిర్మిస్తామని తెలిపా రు.గత వారంలో పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిశానని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు, త్వర లో టిడ్కో ఇళ్లను ప్రజలకు అందజేస్తా మని చెప్పారు. అది మీరు చూడాలని, చేసి చూస్తామని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.ప్రస్తుతం రాష్ట్రం ఉన్న ఆర్థిక పరిస్థితులలో కూడా సూపర్ సిక్స్ పథ కాలను అమలు చేస్తున్నామని, కాని మీరు ఏదో కార్యక్రమం పేరుతో ప్రతి రోజు ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్రంలో ఏదో జరిగిపోతుంది అని తెలిపే ప్రయత్నం చేస్తున్నా, ప్రజలు మిమ్మల్ని ఛీ కొడుతు న్నారని మాకు కూడా తెలుసని ఎమ్మె ల్యే బేబినాయన అన్నారు.అలాగే నిన్న బొబ్బిలి మీదుగా వెళ్లిన బస్సులో జరి గిన సంఘటన తమకు అనుమానం కలిగిస్తుందని, అది కొంతమంది కేవలం ప్రభుత్వ పథకానికి మచ్చ తెచ్చే ప్రయ త్నంగా ఉన్నట్లు కొందరు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు, తక్షణమే ఆ సంఘటనపై విచారణ జరపాలని పోలీ సు వారికి సూచించానని తెలియజేశా రు.ఎరువుల విషయంలో కూడా ప్రతి పక్షాలు కృత్రిమ కొరతను సృష్టించి, రైతులు ఆందోళనకు గురయ్యేలా చేశా రని అన్నారు.అందువలన రైతులు ముందస్తుగా ఎరువులను తెచ్చుకునే ప్రయత్నంలో కొందరికి ఎరువులు అం దించలేకపోయామే తప్ప, వైసీపీ వారు చెప్పే విధంగా ఎరువుల కొరత అయితే లేదని అన్నారు.. తాను ఎప్పటికప్పుడు మార్క్ ఫెడ్ శాఖ అధికారులతో మాట్లా డుతూ విషయాలను తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు.వీలైనంత బొబ్బిలి నియోజకవర్గానికి ఎరువులు తెప్పించి, రైతు భరోసా కేం ద్రాల ద్వారా అందిస్తున్నామని చెప్పారు, త్వరలోనే ప్రతి రైతుకు కావలసిన ఎరువులు అందిస్తామని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. నియోజవర్గ అభివృద్ధికి ప్రతి పక్షం వారి సలహాలు, సూచనలు కూడా మేము స్వాగతిస్తామని ఎమ్మెల్యే బేబి నాయన విలేకరుల . ఎమ్మెల్యే బేబి నాయన విలేకరుల సమావేశంలో తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రా ష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు,బొబ్బిలి పురపాలక చైర్మె న్ రాంబార్కి శరత్ బాబు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, బాడంగి మాజీ ఎంపీ పీ బొంతు త్రినాథ పాల్గొన్నారు..

## జగన్నాధపురం లో డిఎల్డీవో ఆఫీస్ అక్టోబర్ 2న ప్రారంభం..

### పంచాయతీరాజ్ రాష్ట్ర కమిషనర్ కృష్ణకాంత్



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీ సచివాలయంలో శనివారం డిఎల్డీవో కార్యాలయంను ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణకాంత్, మరియు బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ కృష్ణకాంత్ మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ నుండి డిఎల్డీవో కార్యాలయం అధికారికంగా ప్రారంభమవుతుందని అన్నారు, ఇకపై జగన్నాధపురం గ్రామపంచాయతీ నుం డి డివిజన్‌కు సంబంధించిన అన్ని కార్యకలాపాలు కొనసాగనున్నాయని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విజ యనగరం సీఈవో తో పాటు జిల్లా స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మరియు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యుడు రౌతు రామమూర్తి నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నిర్వాహణ కార్యదర్శి అల్లా డ భాస్కరరావు, సర్పంచ్ బొద్దల పద్మ సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రౌతు తిరుపతిరావు, గ్రామపెద్దలు, ప్రజ లు పాల్గొన్నారు..అనంతరం గ్రామంలో ని పెండింగ్ లో ఉన్న పనులు సీసీ రోడ్లు కాలువలకు నిధులు విడుదల చెయ్యా లని.మరియు గ్రామంలో ఉన్న అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలకు స్థలం కేటాయిం చాలని జగన్నాధపురం సర్పంచ్ బొద్దల పద్మ ఎమ్మెల్యే బేబినాయన, మరియు కమిషనర్ కృష్ణకాంత్ లు దృష్టికి తీసు కువెళ్లారు..

## చిత్తూరు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధారాణి ఆకస్మిక తనిఖీ



**కుప్పం నియోజక వర్గం , ఆగష్టు 30/ (ఎల్లో సింగం)**
గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, సేవలపై దృష్టి
చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి. సుధారాణి శనివారం కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బందితో మాట్లాడిన ఆమె, ఆసుపత్రి సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు స్నేహపూర్వక వాతావరణంలో వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. రోగుల రికార్డులను సమయానికి నమోదు చేసి, ఓపీ సెన్సస్‌ను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, క్షేత్రస్థాయి సిబ్బందిపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ కొనసాగించాలని, ఆరోగ్యశాఖ అందిస్తున్న అన్ని రకాల అప్లికేషన్లలో సమాచారాన్ని 100 శాతం అప్‌లోడ్ చేసి పూర్తి చేయాలని డాక్టర్ సుధారాణి స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ, స్థానిక వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చెదల.దివ్య తేజ మృతిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి

**రంపచోడవరం (మారేడుమిల్లి)ఆగస్టు 30 (ఎల్లో సింగం ప్రతినిధి):**
ఆశ్రమ ఉన్నత పాఠశాల నందు 7వ తరగతి చదువుతున్నా చెదల. దివ్య తేజ హాస్టల్ బాత్ రూమ్ నిన్న సాయంత్రం సుమారు 4,గంటల టైమ్ లో కిందపడి తలకు దెబ్బతగిలి విద్యార్థిని ఇబ్బంది పడుతున్న సంబంధిత హాస్టల్ సిబ్బంది మరియు డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అలాగే %ఙూబౌ%, రంపచోడవరం వారు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే గిరిజన విద్యార్థి దివ్య తేజ చనిపోవడం జరిగింది. హాస్టల్ లో చదువుతున్న విద్యార్థినిలకు ఏం జరుగుతుందో గుర్తించలేని పరిస్థితిలో హాస్టల్ సిబ్బంది,డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అలాగే %ఙూబౌ%, రంపచోడవరం ఉన్నారని, సరైన పర్యవేక్షణ లేని మూలంగానే విద్యార్థినీ నిండు ప్రాణాలు పోయాయి. ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ తక్షణమే చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా %ఙూబౌ%, రంపచోడవరం మరియు %ణణ% ట్రైబల్ వెల్ఫేర్ వొచ్చిన దగ్గర నుండి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దయచేసి వారి మీద కట్టిన చర్యలు తీసుకోవాలి

